## ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు



**సీజనల్ వ్యాధుల విషయంలో** ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలో ఆయన విస్తృతంగా పర్యటించి, వివిధ వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.






# సూచిక బోర్డులను కప్పేసిన ముళ్లపొదులు




సూచిక బోర్డులను ముళ్ళపొదలు కప్పేయడంతో ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. అందోలు మండలంలోని అన్నాసాగర్ వద్ద పెద్ద చెరువు మీదుగా ఉన్న జాతీయ రహదారి 161 కు ఇరువైపులా ముళ్ళపొదలు ఏపుగా పెరిగాయి. రహదారిపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం కప్పేసి ప్రయాణికులకు ప్రమాద హెచ్చరికలు కనిపించకుండా చేస్తున్నాయి. ఈ ముళ్ళ పొదలు దాదాపు రెండు మూడు గజాలు రోడ్డుపైకి రావడంతో రెండు వాహనాలు ఒకేసారి పాస్ కావడం కూడా ఇబ్బందికరంగా మారింది. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు అస్సలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సమీపంలోని ప్రధాన పట్టణమైన జోగిపేటకు అనుసంధానంగా ఉన్న ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అయినా ఈ రహదారి పట్ల ఆర్ అండ్ బి అధికారులు అలసత్వం వహిస్తున్నారు.

## హుస్నాబాద్ రూపురేఖలు మార్చిన ఘనత బిఆర్ఎస్ దే



- గౌరవెల్లి నిర్వాసితులకు 30 లక్షలు ఇస్తామని 17 లక్షల పరిమితం
- కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారి మంజూరు కాలేదు
- 100 పడకల ఆసుపత్రి తప్ప కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు
- హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్

## భూ సంస్కరణల చట్టం తెచ్చిన గొప్ప నేత పీవీ నరసింహారావు

ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో భూసంస్కరణల చట్టం తెచ్చి సొంత భూములను పేదలకు పంచిన దార్శనికులు, ఆర్థిక సంస్కరణల పితామహుడు దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.



# హుస్నాబాద్ రూపురేఖలు మార్చిన ఘనత బిఆర్ఎస్ దే

**గౌరవెల్లి నిర్వాసితులకు 30 లక్షలు ఇస్తామని 17 లక్షల పరిమితం**

**కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారి మంజూరు కాలేదు**

**100 పడకల ఆసుపత్రి తప్ప కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు**

**హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్**



**హుస్నాబాద్, జూన్ 28 (ప్రజా జ్యోతి):** గడచిన 10 సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100 శాతం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి, అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని డాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 17 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరని ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మందులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదని ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న రహదారి బిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు. మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు. ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం, మాతా శిశు 100 పడకల ఆసుపత్రి, గౌరవెల్లి ప్రాజెక్టు 95 శాతం వరకు పనులు పూర్తి చేశామని, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం, ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని, బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు. ఇవన్నీ బిఆర్ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు. కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గత్యైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీపి కార్యాలయ భవనం, ఎన్పీడీసీఎల్ డిఈ కార్యాలయ భవనం, మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టిఏ కార్యాలయం, మహాసముద్రం గండి ప్రాజెక్టు పూడ్చివేత పనులు, జాతీయ రహదారి మంజూరు చేయించడం, రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయించడం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, మార్కెట్ కమిటీలో అదనంగా గోదాముల నిర్మాణం ఇవన్నీ తన హయాంలో జరిగిన పనులు కావా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో 100 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్తే మాయ మాటలతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు హుస్నాబాద్ ను కబ్జాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఆరోపించారు. ఇలాంటి మోసకారి కాంగ్రెస్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్ని మంజూరు తీసుకొస్తే భవనాలు పూర్తి చేస్తే ముఖ్యమంత్రి నా ఇంటికి వచ్చిన హుస్నాబాద్ కు సతీష్ కుమార్ ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరమన్నారు. అవినీతి రహితంగా గత పది సంవత్సరాలు తనహయాంలో పరిపాలన కొనసాగిందన్నారు. ఇప్పుడు పోలీసు పోస్టింగ్ ఇతరత్రా రెవెన్యూ పోస్టింగులకు డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని ఇలాంటి దోపిడీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పది సంవత్సరాలలో జరిగిందని ఏ ఒక్క అధికారితో నిరూపించలేరని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారి నోటికాడ బుక్కను గొంజుకొని, దొడ్డిదారిలో బీఫామ్ పొంది, అడ్డదారిలో గెలిచిన పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన నాపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు ఉటుందని మంత్రి పొన్నంతో పాటు కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, క్రియాశీలక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సౌండ్ బహుకరణ



**రాయపోల్.జూన్ 28 ప్రజా జ్యోతి.** లయన్స్ క్లబ్ అప్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని పెద్ద ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలకు మైక్ సౌండ్ పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం గౌడ్ . ట్రెజరీ సత్యనారాయ ణలు మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృత కార్యక్రమాలకు వివిధ రకాల పాఠశాల నిర్వహించే కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉండేటట్లు పాఠశాలకు మైక్ సెట్ ను అందజేయడం జరిగిందన్నారు. దీని విలువ సుమారుగా రూ. 7500 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో మెరుగైన ఫలితాలు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు. పాఠశాలకు. గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి మంచి పురోగతి సాధించాలని కోరుకున్నారు భవిష్యత్తులో కూడా పేద బడుగు బలహీన వర్గాలు చదువుకునే పాఠశాలలకు మా క్లబ్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయుని బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్, జూన్ 28 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు, నమస్తే తెలంగాణ దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ దరిపల్లి రాజు, రిపోర్టర్ ఠాగూర్ నర్సింగ్ యాక్సిడెంట్లో కాలుకు గాయం కాగా శనివారం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే తోపాటు హనుమకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, సిద్దిపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సుద్దాల చంద్రయ్య , బీలూ నాయక్, తిరుపతిరెడ్డి, ఆకుల వెంకట్, ఎండి అన్వర్, కందుకూరి సతీష్, పెసరు సాంబరాజు తదితరులు ఉన్నారు.

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**రాయపోల్ జూన్ 28 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం గొల్లపల్లి,ఉదయపూర్, టెంకంపేట, రాంసాగర్, కొత్తపల్లి, కృష్ణ సాగర్, రాయపోల్, మంతూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు.రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ మూడు పూటలా కడుపునిండా తినడానికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రూ.500 గ్యాస్ పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఈ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీర్వాదం ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ఇన్చార్జి విజయ భాస్కర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులు కిష్టారెడ్డి, దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నరేష్, పాల రామగౌడ్, యాదిరెడ్డి, రామకృష్ణ,మహేష్, కరుణాకర్, మహిపాల్, సురేష్, స్వామి, రాజు, రవి, ప్రశాంత్, వెంకటరెడ్డి, లక్ష్మణ్, యాద

# ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు

కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) సీజనల్ వ్యాధుల విషయంలో** ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలో ఆయన విస్తృతంగా పర్యటించి, వివిధ వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు బాధ్యతతో మెలిగి, పరిసరాల పరిశుభ్రతకు మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నివారణకు కీలకమని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించే దిశగా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలను మున్సిపాలిటీ లక్ష్యం' వైన్ షాపుల నుండి ప్రారంభం అవ్వాలని పేర్కొన్నారు. వైన్ షాపుల యాజమాన్యం షాప్ ముందు ప్లాస్టిక్ వేస్తే రూ. 5000 జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. నర్సాపూర్ను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంలో ప్రజలు, అధికారులు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్, మానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ ఫైజల్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాలను పరామర్శ





మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి

పాపన్నపేట మెదక్ జూన్ 28 : (ప్రజాజ్యోతి ) పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలిసి పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ముద్దాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దానయ్య ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకోగా దానయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, అలాగే చీకోడ్ తాజా మాజీ సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి కూతురు వివాహం ఇటీవల జరిగింది. వారి గృహానికి చేరుకొని విజయ తిరుపతిరెడ్డి కూతురుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త లింగాయిపల్లిలో పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం నర్సింగ్ రావు పల్లి తండాలో ఇటీవల రోడ్ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. యూసఫ్ పేట మాజీ సర్పంచ్ ఎరుపుల దాసు కిడ్నీ సమస్యలతో దయాలసిస్ చేయించుకుంటు న్నారు. దాసును పరామర్శించి, మనోధైర్యాన్ని తెలిపారు. గాంధారిపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు విశ్వం గారి తండ్రి ఇటీవల మరణించడం జరిగింది, అదేవిధంగా తుమ్మల పల్లి గ్రామానికి చెందిన లచ్చమ్మ శుక్రవారం మరణించారు.మెదక్ మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తండి కిష్టయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరివెంట మెదక్ జిల్లా పరిషత్ తాజా మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, మెదక్ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొత్తపల్లి జగన్,తాజా మాజీ సర్పంచ్ లు గురుమూర్తి గౌడ్ లింగారెడ్డి, శ్రీనాథ్ రావు,నవీన్ గౌడ్, బద్రి మల్లేశం, నాయకులు దుర్గయ్య,కిష్టయ్య, తిరుపతి రెడ్డి,అనిల్ రెడ్డి, గోపాల్ సాయి రెడ్డి,ఆంటోనీ, తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులు అందజేత.

కాంగ్రెస్ యువ నాయకురాలు శివాని షట్కార్..



**కల్హే ర్.28.జూన్ట ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు మండలాలకు. గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంర్ఫ్ చెక్కులను ఖేడ్లోని జహీరాబాద్.ఎం.పీ . సురేష్ కుమార్ షట్కార్ నివాసంలో కాంగ్రెస్ యువ నాయకురాలు శివాని షెట్కర్ పంపిణీ చేశారు. కిషన్ నాయక్ తండాకు చెందిన లక్ష్మికి రూ.20 వేలు, మాలిబాయి, నవతా బాయిలకు రూ.16,500 చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధిని పార్లమెంటు నియోజక వర్గంలో ఉన్న ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో మాజీ ఎం.పీ.పీ. రామారావు, చందర్, మనోజ్. లబ్ధిదారుల్లో ప్రజా నాయకులు తదితరులు ఉన్నారు

## దాడి చేసిన నాయకులను అరెస్ట్ చేయాలి

జిల్లా అధ్యక్షులు శంఖర్ దయాల్ చారి డిమాండ్



**మెదక్ జూన్ 28: (ప్రజాజ్యోతి ) మహాన్యూస్ టీవీ** కార్యాలయంపై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి డిమాండ్ చేశారు. శనివారం మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ కు జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదని, భావ స్వేచ్ఛ ప్రకటనను హరించే విధంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు చేయడం సబబు కాదన్నారు. మహా టీవీ ఛానల్ ఫోన్ టాంపరింగ్ వార్తా ప్రసారం చేస్తే దాడులు చేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగరాజు, జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు వికాస్, సీనియర్ జర్నలిస్టులు రాజశేఖర్, ప్రకాష్, మురళి, రహమత్, అల్లాడి శేఖర్, రమేష్ గౌడ్, కృష్ణమూర్తి, యాదగిరి, హైమద్, ఇంతియాజ్, సద్దర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం

నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి పాల్గొన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి



**కల్హే ర్ 28.జూన్ ట ప్రజా జ్యోతిఃః** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు సురేష్ కుమార్ శెట్కార్ గారు, ఆసుపత్రి చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి గారు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు. సభలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు: ఎంపీ నిధుల ద్వారా అత్యవసర సేవల కోసం ఒక నూతన అంబులెన్సు ను మంజూరు చేయడం. ఆసుపత్రి పరిసరాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం సీస్సార్. గ్రాంట్ ద్వారా సీసీ రోడ్ నిర్మాణం. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డీసీఎంహెచ్ గారితో చర్చించి, గైనకాలజిస్ట్ డాక్టర్లను నియమించేందుకు చర్యలు ప్రారంభించడం. ఈ సమావేశం ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి మరింత బలాన్ని ఇవ్వాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నాయకులు కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారితో నారాయణఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, ఆసుపత్రి సూపరేండెట్ రమేష్, డీసీఎంహెజ్ సంగమేష్ రెడ్డి ప్రజ ప్రతినిధులు తదితరులు కలరు

# సూచిక బోర్డులను కప్పేసిన ముళ్లపొదులు

-తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

**ఆందోల్, జూన్ 28, (ప్రజాజ్యోతి):** సూచిక బోర్డులను ముళ్ళపొదలు కప్పేయడంతో ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. అందోలు మండలంలోని అన్నాసాగర్ వద్ద పెద్ద చెరువు మీదుగా ఉన్న జాతీయ రహదారి 161 కు ఇరువైపులా ముళ్ళపొదలు ఏపుగా పెరిగాయి. రహదారిపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం కప్పేసి ప్రయాణికులకు ప్రమాద హెచ్చరికలు కనిపించకుండా చేస్తున్నాయి. ఈ ముళ్ళ పొదలు దాదాపు రెండు మూడు గజాలు రోడ్డుపైకి రావడంతో రెండు వాహనాలు ఒకేసారి పాస్ కావడం కూడా ఇబ్బందికరంగా మారింది. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు అస్సలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సమీపంలోని ప్రధాన పట్టణమైన జోగిపేటకు అనుసంధానంగా ఉన్న ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అయినా ఈ రహదారి పట్ల ఆర్ అండ్ బి అధికారులు అలసత్వం వహిస్తున్నారు. శనివారం బైక్ పై వెళుతున్న ఓ ప్రయాణికుడు ఒకేసారి రెండు వాహనాలు ఎదురెదురుగా రావడంతో బైక్ ముళ్ళ పొదలకు అనుకునేలా ఆపుకోవాల్సి



వచ్చిందని తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకోగలిగానని ఆ ప్రయాణికుడు వాపోయాడు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం, రాజకీయ నాయకులు కూడా తమకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించడం పట్ల స్థానికులు, వాహనదారులు ఒకింత అసహనంతో ఉన్నారు. కనీసం ఉపాధి హామీ పనిలోనైనా ఏపుగా పెరిగి రోడ్డుపైకి వచ్చిన ఈ ముళ్ల పొదలను తొలగించి ప్రయాణికులల ఇక్కట్లను దూరం చేయాలని కోరుతున్నారు

# శివ్వంపేటలో పర్యటించిన టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

ంలాంచనంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 28:** సోనియాగాంధీ కృపతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని తద్వారా ముఖ్యమంత్రిగా కొనసాగిన కెసిఆర్ తో పాటు వారి కుటుంబం దోచుకున్న సొమ్ముతోని రాష్ట్రం అప్పుల పాలు అయిందని టీపీసీసీ కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.శనివారం నాడు శివ్వంపేట మండలంలో పర్యటించారు,ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 40 ఇండ్లకు మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ఆవుల రాజి రెడ్డి తోపాటు పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు కమలా పూల్ సింగ్,మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంతరావు సీనియర్ నాయకులు పి,సుధీర్ రెడ్డి, పెద్దపట్లూరి మాధవరెడ్డి,తదితర చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు.నిరుపేదల కల నేడు సాకారం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఏం ఒరగబెట్టింది లేదు అని ఆయన ధ్వజ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు అమలు అవుతున్న




సంక్షేమ పథకాలను అన్ని మండలాలలో పర్యటిస్తూ సమీక్షిస్తున్న విషయాన్ని ఆవుల రాజిరెడ్డి గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భానూరి నారా గౌడ్,భావన గారి శ్రీనివాస్, వారాల గణేష్,బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,చెన్నాపూర్ రవీందర్ యాదవ్ యాదవ్.ఎల్కంటి వినోద్ కుమార్,ఇను గారి శ్రీనివాస్. మురళీధర్ రెడ్డి.బల్వంత్ రెడ్డి,గడ్డమీది కృష్ణ,కమలయ్య గారి వెంకటేష్, అయ్యగారి యాదగిరి,వంజరి గౌరీ శంకర్. దావూద్ భాయ్,బిస్కుంద అంజయ్య,బిజిలిపురం సత్తయ్య,బోయిని నాగరాజు గౌడ్,వజ్జా శ్రీను,ప్రభు లింగం,షేక్ అలీ,ఇను గారి అరుణ్ పటేల్,ఇసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,మెతుకు మల్లేష్,కోలా కిషన్ నాయక్,తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# సోదరుడు సురేష్ మరణం పార్టీకి తీరని లోటు

-సురేష్ పార్థీవ దేహానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులను ఓదార్చిన త్రిషా మణికంఠలు

**అందోల్, జూన్ 28, (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మండలం మేడికుంద గ్రామానికి చెందిన తలారి సురేష్ మరణ వార్త తెలిసిన త్రిషా మణికంఠలు శనివారం వారి స్వగృహానికి వెళ్లి నివాళులు అర్పించారు. మేడికుంద గ్రామం మాజీ సర్పంచ్ కుమారుడు తలారి సురేష్ తీవ్ర అనారోగ్య పరిస్థితి నెలకొని అకాల మరణం పొందాడు.



పార్టీ కార్యకర్త మరణ వార్త తెలిసిన త్రిషా మణికంఠలు శనివారం వారి స్వగృహానికి వెళ్లి సురేష్ పార్థీవదేహానికి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో మునిగిన సురేష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. సోదరుడు సురేష్ మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. సురేష్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట అనుచరులు అనేకమంది పాల్గొని తలారి సురేష్ కు నివాళులు అర్పించి, కడసారి వీడ్కోలు పలికారు.

## జూలై 9 న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయండి'



సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్

**కల్హే ర్. 28.జూన్.ట ప్రజా జ్యోతి ఈ** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేశ్ అన్నారు. శనివారం కల్హేర్ మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులతో సమ్మె కరపత్రం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులను కాలరాస్తుందని పేర్కొన్నారు. జులై 9న జరిగే దేశభక్తి సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ. కల్హేర మండలానికి చెందిన నాయకులు కార్మికులు తదితరులు. ప్రజా నాయకులు పాల్గొన్నారు

## సీనియర్ నాయకుడు భారత్ సెట్ ని పరామర్శించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



**కల్హే ర్. 28.జూన్ ట ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ వివేకానంద మహేందర్ గారి తండ్రి భారత్ షెట్ అనారోగ్యం తో ఆసుపత్రి నుండి కోలుకొని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్లి గారు వెళ్లి భారత్ శెట్ గారిని పరామర్శించి ధైర్యం చెప్పారు మాజీ వార్డ్ మెంబర్ దిగ్వాల్ మనోహర్ తదితరులు ఉన్నారు

## జిల్లాలో విషాదం



మెదక్ కోర్టు భవనం పైనుంచి దూకి దంపతుల ఆత్మహత్యయత్నం

అక్కడికక్కడే దుర్మరణం చెందిన రమ్య

భర్త నవీన్ ఇద్దరు పిల్లల పరిస్థితి విషమం

**మెదక్ జూన్ 28: (ప్రజాజ్యోతి )** జిల్లా కేంద్రం మెదక్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది. మెదక్ జిల్లా కోర్టుకు శనివారం కేసు ఇయరింగ్ కు వచ్చిన ఓ కుటుంబం కోర్టు భవనం పైనుంచి దూకి కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది . రమ్య నవీన్ దంపతులు పిల్లలతో కలిసి ఆత్మ హత్య కు పాల్పడగా రమ్య(30) అక్కడి కక్కడే మృతి చెందగా భర్త నవీన్ ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉందన్నారు. గమనించిన స్థానికులు ముగ్గురినీ మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు దౌల్తాబాదు చెందిన వారిగా గుర్తించారు. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రమ్య దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నవీన్ ను గతంలో ప్రేమ వివాహం చేసుకుంది.గత ఏడాది నవీన్ అత్తగారి ఇంటిపై సుతిల్ బాంబు వేయడంతో అప్పట్లో రామాయంపేట పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.అప్పటి నుంచి భార్య భర్తల మధ్య నిత్యం గోడవలు జరుగుతు న్నాయి.కాగా అదే కేసు ఇయరింగ్ రావడంతో కోర్టు ప్రాంగణంలోనే గొడవ పడ్డ భార్యభర్తలు ఆత్మహత్యా యత్నానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# శివ్వంపేటలో మాజీ ప్రధాని పివి నరసింహారావుకు ఘన నివాళి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 28:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా స్వగృహం ఆవరణలో నిర్వహించిన దేశ మాజీ ప్రధాని స్వర్గీయ నరసింహారావు జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి,నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి మాధవరెడ్డి,మాజీ జెడ్పీటీసీ సభ్యులు లక్ష్మీకాంతరావు. కమలాపూల్ సింగ్.శివ్వంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తదితరులు హాజరై మాజీ ప్రధాని పివి నరసింహారావుకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి చింతల వెంకటరామిరెడ్డి పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ స్వర్గీయ పథంలో నిలిపిన దార్శనికుడని వారు కొనియాడారు,పీవీ నాయకులు తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పివి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, భానూరి



నారా గౌడ్, బుర్ర మురళి గౌడ్, పుట్ట మహేందర్, రవీందర్ యాదవ్,గడ్డమీది కృష్ణ,షేక్ అలీ, ఇసు గారి అరుణ్, వంజరి గౌరీ శంకర్, దావూద్ భాయ్, నాగభూషణం, ఎల్కంటి వినోద్ కుమార్, మురళీధర్ రెడ్డి, ప్రభు లింగం, బిస్కుందు అంజయ్య. బిజిలిపురం ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజు గౌడ్,సత్తయ్య, అయ్యంగారి యాదగిరి. భావన గారి శ్రీనివాస్. కమలయ్య గారి వెంకటేష్, బోయిని నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రకళ వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారు మరియు ఎమ్మెల్యే డా. సంజీవ్ రెడ్డి

**కల్హే ర్/ నారాయణఖేడ్.28.జూన్. టప్రజా జ్యోతిఊ.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజికవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదివిన 1983 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మిత్ర సోషల్ సర్వీస్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకొని, అధ్యక్షుడిగా వివేకానంద మహేందర్ నేతృత్వంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తాము చదువుకున్న పాఠశాలలోనే మిత్రకళ వేదికను ఏర్పాటు చేసి, దాని ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ గౌరవనీయులు శ్రీ సురేష్ కుమార్ శెట్కార్ గారు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి , రాష్ట్ర యువకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ హాజరయ్యారు. సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలు మరింత తాజాగా గుర్తుకొస్తున్నాయి. నారాయణఖేడ్‌లో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడం, పాఠశాల అభివృద్ధికి సి అర్ అర్.నిధులు సమీకరించడం



వంటి కార్యక్రమాలు ఎంపీ, ఎమ్మెల్యే నిధుల ద్వారా సాకారం అవుతున్నాయి. అలాగే నవోదయ విద్యాలయాన్ని నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహీర్ అలీ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, శంకర్ శెట్, రషీద్, ఫయాజ్, సత్యం శెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ అంబేద్కరుడా నీ ఉనికి ప్రమాదాలకు నెలవయ్యేలా చేసింది ఎవరు..

**-రహదారి విస్తరించకుండా రోడ్డు మధ్యలో అంబేద్కర్ విగ్రహం పెట్టడం సరికాదంటున్న స్థానికులు**

**అందోలు, జూన్ 28, (ప్రజాజ్యోతి):** రహదారిని విస్తరించకుండా రోడ్డు మధ్యలో అంబేద్కర్ విగ్రహం పెట్టడం వల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రమాదాలకు నెలవుగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అందోల్ - జోగిపేట మున్సిపల్ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 161 పై గల అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ఓ బైక్ పై వెళుతున్న



వాహనదారుడు యూటర్న్ తీసుకుంటుండగా అటువైపుగా వస్తున్న మరో బైక్ ఢీ కొట్టింది. ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేసి వారిని పట్టనంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. ప్రమాద ఘటన స్థలి వద్ద ఉన్న ప్రత్యక్ష సాక్షులు స్పందిస్తూ యూటర్న్ తీసుకుంటుండగా ఎదురుగా వస్తున్న వాహనం కనపడకే ప్రమాదం జరిగినట్లు అభిప్రాయపడ్డారు. గతంలో అంబేద్కర్ విగ్రహం రోడ్డుకు పక్కనగా ఉండేదని, కానీ కొంతమంది నాయకులు అత్యుత్సాహంతో రోడ్డు విస్తరణ పనులు చేయకుండానే విగ్రహాన్ని రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. పట్టణంలో ఈ ప్రాంతం ప్రధాన చౌరస్తాగా ఉండడం, యూటర్న్ తీసుకునే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా పోవడంద్వారా తరచూ ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కరున్ని రోడ్డు మధ్యలో పెట్టి అంబేద్కర్ చౌరస్తాను ప్రమాదాలకు నెలవయ్యేలా చేశారని, ఇందుకు బదులుగా నాయకులు అభాగ్యుల ఆశాజ్యోతి అంబేద్కర్ కు పట్టణంలో ఓ ప్రత్యేక భవనం ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని, రోడ్డు మధ్యలో కాకుండా రోడ్డు పక్కన అంబేద్కర్ విగ్రహం ఉండడం ఉచితమైనదని, అంబేద్కర్ చౌరస్తాను ప్రమాద స్థలిగా మార్చిన నాయకుల తీరు పట్ల స్థానికులు, వాహనదారులు అసహనాన్ని వ్యక్త పరుస్తున్నారు.

# జనగామ ఎమ్మెల్యేను పరామర్శించిన పోతిరెడ్డిపల్లి బిఆర్ఎస్ నాయకులు



**చేర్యాల జూన్28( ప్రజాజ్యోతి):** ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు ప్రమాదవశాత్తు గాయపడిన జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా నేడు వారి నివాసానికి వెళ్లి వారినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ పల్లాకు అందజేశారు.ఈ పరామర్శ లో భాగంగా గూడూరు బాలరాజ్, కత్తుల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణవేణి, గర్నపల్లి చంద్రం, గూడేల్లి బాల్ రెడ్డి,ఆరేపల్లి లక్ష్మణ్, కనకయ్య, కత్తుల వెంకటరెడ్డి, కుమార్, నరేష్ ,రాజబాబు,వినోద్,శ్రీను పాల్గొన్నారు

# భూ సంస్కరణల చట్టం తెచ్చిన గొప్ప నేత పీవీ నరసింహారావు

**సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**

**హుస్నాబాద్, జూన్ 28( ప్రజా జ్యోతి ) :** ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో భూసంస్కరణల చట్టం తెచ్చి సొంత భూములను పేదలకు



పంచిన దార్శనికులు, ఆర్థిక సంస్కరణల పితామహుడు దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. బహుభాష కోవిదుడు, భారతరత్న పీవీ నరసింహారావు 104 వ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచిన మహానేత అని కొనియాడారు. దేశ ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, పత్రికా విలేఖరిగా, రచయితగా పనిచేసిన గొప్ప నాయకులు పీవీ నరసింహారావు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పివి నరసింహారావు పేరును వాడుకుంది తప్ప చేసిందేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కాంగ్రెస్ పాలనను తప్పు పట్టడం సరికాదని, సొంత ప్రయోజనం కోసం హుస్నాబాద్ ప్రాంతాన్ని చేస్తానన్న నాయకులు ఏం చేశారని గౌరవెల్లి ప్రాజెక్టు నేటికీ ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. నలుగురు మంత్రులు నవ్వుల పాలు అయ్యారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రులు చేపట్టనున్న అభివృద్ధి పనులు కనబడడం లేదా అని ప్రశ్నించారు. విమర్శలతో తమకు పనిలేదని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజాపాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ, బూరుగు కృష్ణ స్వామి , బొమ్మగాని హరిబాబు , వెన్న రాజు, బిక్యనాయక్, గుర్రాల లింగారెడ్డి, పెరమండ్ల నర్సాగౌడ్, గట్టు రాములు, పచ్చిమట్ల రాధ , గడిపె రమాదేవి, పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.